# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

సంఘమిత్ర పాఠకులకు అందరికీ విజయదశమి మరియు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నది. సంఘమిత్ర క్రమముగా విజ్ఞానమును వివిధ సంఘములలోను, వేరు వేరు మండలములకు సంబంధించిన పాఠశాలలోను పంచుకోవాలని ప్రయత్నము చేస్తూనే ఉన్నది. చాలామంది విద్యార్థులు మేధమేటిక్స్ పద్ధతులవలన లాభమును పొందుతున్నారు.

మన పెద్దలు చెప్పినట్లు 'విజ్ఞానము, ధనము మరియు ఆనందము పంచినకొద్దీ పెరుగుతాయి.' కావున సామాన్యశాస్త్రము, వార్తలకు సంబంధించిన విషయములను, సంస్కృతికి సంబంధించిన లేదా నలుగురికి ఉపయోగపడుతుందని అనుకునే ఏ విషయము పైన అయినా శీర్షికలను పంపండి. దానిని ఎలా ప్రచురించాలో అది మేము చూసుకుంటాం. మీ రచనలను గాని, వివిధ శీర్షికలను గాని susri@sanghamitra.org <mailto:susri@sanghamitra.org> కి పంపండి.

సంఘమిత్రలోని సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం!, బాలమిత్ర వంటి శీర్షికలకు సరియైన సమాధానములు పంపినవారికి బహుమతిని ఇవ్వడానికి స్నేహితులను, సంఘమిత్ర శ్రేయోభిలాషులను సంప్రదించడం జరిగింది. కొంతమంది స్నేహితులు దీనికొఅకు ధనరూపేణగాని, వస్తురూపేణగాని బహుమతులను అందజేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేసారు. సమాధానములు పంపడం విషయములో ఇక మీదే ఆలస్యం.

గత సంచికలోని పద'చదరంగం', చెప్పుకోండి చూద్దాం!, సమస్యల'తోరణం', "Kids Crossword" లను సాధించడానికి ప్రయత్నం చేసిన వారందరికి మా అభినందనలు. ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు డిశంబరు 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన E-mail లేదా Postal చిరునామాకు పంపగలరు. విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **డిశంబరు 15**.

సంపాదక బృందం.

మా చిరునామా:

Editor, Sanghamitra,
12176 Vivacite Walk, Apt# B,
Saint Louis,
MO 63146.

Phone : (314) 395-9516

E-mail :
susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com